
తల్లి
మనసు
నాగేశ్వరరావు

సిటీబస్సులో ఎక్కికూర్చున్న జానకి మనస్సు పూలతోటపై వెన్నెలవర్షంవలె హాయిగా ఉంది. ఆమె ఒళ్లంతా ఉత్సాహంతో ఊగిపోతూంది. అప్రయత్నంగానే ముఖం నిగనిగలాడే దరహాసంతో మెరిసిపోతూంది. ఆమెకు లోకం ఎంతో మంచిగా కనబడజొచ్చింది.

బుసలు పెడుతూ సిటీబస్సు పబ్లిక్‌గార్డెన్స్ రోడ్డు మీదమంచి కుంటుకుంటూ పోతూంది. ఒళ్లు మరువని రాత్రి—విద్యుద్దీపాల కాంతిలో కళ్లు అర్పుతూంది. బస్సులో కదలిక్కైన సంతోషంతో కూర్చున్న జానకి హృదయానికి వీధికి ఇరువైపులా వెలిగే రంగురంగుల దీపాల వెలుగు—సుఖమైన వాతావరణాన్ని కలిగిస్తూంది. 'ఈ రోజు తనకు నిజంగా ఎంతో పర్వదినం' అని మాటిమాటికీ జానకి మనస్సులో అనుకుంటూంది. ఇంకా ఆమె మానసాంబరంలో ఎన్నో మధురమైన ఆలోచనలు వెన్నెల్లో తెల్లకొండలు మెరిసినట్లు మెరుస్తున్నాయి.

తను ఊహించినట్లుగా జీవితం చక్కని మలుపును తిరుగబోతూంది. తన ప్రేమా, కలలూ, అంచనాలూ, ఆలోచనలూ,అనుభూతులూ—వాస్తవికతకు దాపుగా రాబోతున్నాయి. మోహనరావు తనను పెళ్లి చేసుకొనేందుకు అంగీకరించాడు. పైగా అతని తల్లితండ్రులు కూడా ఈ వివాహానికి పూర్తిగా అంగీకారాన్ని తెలిపారుట. సంవత్సరం క్రితం తమ ఇరువురి హృదయాల్లో జనించిన ప్రేమాభిమానాలు క్రమంగా పెరిగి, ఈ రోజు పరిపక్వదశకు వచ్చాయి. మోహనరావు అందమైన యువకుడు. తన మనస్సును అన్నివిధాలా ఆకర్షించిన యోగ్యుడు. నెలకు రెండువందల రూపాయలు సంపాదించే ఉద్యోగపుహోదాతో జీవితాన్ని నిశ్చింతగా దర్శిస్తున్న శాంతమూర్తి. తనను మనసారా ప్రేమించాడు. తన బ్రతుకులో సౌఖ్యానికి హృదయపూర్వకంగా హామీ ఇచ్చాడు. తను అతన్ని నమ్మింది. ఆత్మను అర్పించింది. అతని జీవితపథంలో జీవితాన్ని సాగించేందుకు సంకల్పించుకుంది. ఇంతకుముందు పబ్లిక్ గార్డెన్స్‌లో, తెల్లని కాంతిలో పచ్చగడ్డిపై మెత్తగా కూర్చున్నప్పుడు, తన కళ్లల్లోకి నిశ్శబ్దంగా చూస్తూ ఆ శుభవార్త చెప్పాడు. ఆపైన, ఆ వార్త విన్నప్పుడు—తనలోని సర్వేంద్రియపారవశ్యాన్ని చూసి, అతనూ ఆనందపు టుత్సాహంతో పరవశుడై, తనను దగ్గరకు తీసికొని, గాఢంగా ముద్దుపెట్టుకున్నాడు. ఇప్పటికీ ఆ మధురక్షణాలు తన మనోవీధిలో తోరణాలవలె వ్రేలాడుతూనే ఉన్నాయి.

కొద్దిరోజుల్లోనే తను వివాహితురాలవుతుంది. కోరుకొన్న యువకుడు జీవిత భాగస్వామిగా లభిస్తాడు. అంతకంటే తను

*అటు కన్నతల్లి. ఇటు ప్రాణాధికంగా ప్రేమించిన యువకుడు. అటు జన్మ ఇచ్చి బ్రతుకుకొక ఆధారం కల్పించిన మాతృమూర్తి. ఇటు జీవిత సాఫల్యానికి పట్టుగొమ్మ అయిన వ్యక్తి. ఎవరి ఇష్టం పాటించాలి? ఎవరిని కాదనాలి? అదీ సమస్య. అయినా తల్లి హృదయం అర్థంచేసుకొనడం ఏ బిడ్డకు సాధ్యం?*

ఎక్కువగా భగవంతుణ్ణి మటుకు వాంఛించినదేముంది? తనకు తానుగానే భర్తను ఎన్నుకుంది. వివాహానికి అంగీకారాన్ని పొందింది. ఈ విషయంలో అమ్మకు పెద్ద శ్రమను, బాధ్యతను, డబ్బుఖర్చును తగ్గించినట్లు తను గర్వపడవచ్చు. ఆమధ్య అమ్మ ఎవరితోనో ఇంటికి వచ్చిన దూరపు బంధువుతో తన పెళ్లి ప్రస్తావన తెస్తూ—

"ఏం పెళ్లిళ్లో, ఏం వ్యవహారాలో! ఈ రోజుల్లో ఆడపిల్లపెళ్లి చేయటమంటే మాటలతో అయ్యేదా! కనీసం కట్నంగా వంద రూపాయలైనా లేనిదే—నిరుపేదల పిల్లలకు కూడా పెళ్లిళ్లు కావడంలేదు. ఉన్నవాళ్ళ సంగతి సరేసనుకో. వేలకు వేలు! ఆడపిల్లల అందాలు, చదువులు, తెలివితేటలు— కట్నాల ఆకర్షణకు గాలిలో గడ్డిపోచలకుమల్లే కొట్టుకుపోతున్నాయి. పైగా రానురాను పెళ్లి విషయంలో ఆడపిల్ల చదువుకోవడం కొందరి దృష్టిలో 'అయోగ్యత' గా పరిణమిస్తున్నది. ఉద్యోగం చేస్తున్న ఆడపిల్లల విషయం మరీ విపరీతంగా ఉన్నది. 'మీ అమ్మాయి బి. ఏ. ప్యాసైనదా? అయితే మొగుడు ఎం.ఏ.కి తక్కువవాడు పనికిరాడు. మగవాళ్ల ఆఫీసులో పని చేస్తూఉన్నదా? రోజూ ఎంతోమంది మగవాళ్లతో మాట్లాడుతూ కలిసి తిరుగుతూ ఉంటుందా? అయితే బాగోగులు జాగ్రత్తగా విచారించాల్సిందే'— అంటున్నారు. ఆడపిల్లల పెళ్లిళ్ల విషయంలో కాలం ఇట్లా కరుగ్గా ఉండగా మా జానకికి ఎట్లా పెళ్లి చేయాలో, ఎన్ని అవస్థలు పడాలో, ఎన్ని అవమానాలకు తట్టుకోవాలో ఆ శ్రీరామచంద్రుడికేతెలియాలి" అన్నట్లు జ్ఞాపకం. తను ఈ పెళ్లివిషయం చెబితే అమ్మ ఎగిరి గంతేస్తుంది. ఎంతో సంతోషపడుతుంది. తనమీదనుంచి తీరిపోయిన కష్టమైన బాధ్యతకు ఆవిడ మనస్సు ఎంతో హాయిని పొందుతుంది. నాన్న బ్రతికిఉంటే అమ్మకు ఇన్నికష్టాలు ఉండేవికావు. ఇన్ని బాధ్యతలతో ఆవిడ మనస్సు అశాంతి నిలయమయ్యేది కాదు. పెద్ద అక్క కృష్ణవేణి పెళ్లి నాన్నే చేశాడు. దానితో నాన్న జీవితకాలంలో తన పరదాలకు పోను మిగిల్చిన డబ్బు కాస్తా హరించుకొనిపోయింది. ఆ తర్వాత నాన్న మశూచికం వ్యాధితో చనిపోయాక, రెండేళ్లకు అమ్మ రెండోఅక్క శారదపెళ్లి ఎంతో శ్రమమీద చేసింది. ఆ పెళ్లికి సూర్యనారాయణగారి దగ్గర చేసిన అప్పు తాలూకు రెండు వందలు— ఆయన దయతలచి తీసివేయబట్టి సరిపోయిందిగానీ, లేకపోతే తన సంపాదన మీద ఇప్పటికీ తీరేదికాదు. తనకు నెలకు ఉద్యోగంమీద వచ్చే నూటపది రూపాయల్లో వెనకబడవేయటానికి అస్కారమేముంది?...కాని ఏమిటో ఒక్కొక్కప్పుడు జీవితంలో, సమాజంలో ఓస్థాయిని చేజిక్కించుకున్న వ్యక్తులు, తమ బ్రతుక్కు భద్రత ఏర్పడిందన్న నమ్మకం కుదిరినప్పుడు, అయినవాళ్లను మర్చిపోవడం కద్దు. అక్కలిద్దరూ హాయిగా పెళ్లిళ్లు చేసుకొని సుఖంగా కాపురాలు చేసుకుంటున్నారు. వాళ్లూ, వాళ్ల భర్తలూ, పిల్లలూ, ఇళ్లూ, సంపాదనా, కూడబెట్టటాలూ మినహా—తల్లిని గురించిగానీ, తనను గురించిగానీ ఎప్పుడూ ఆలోచించరు; ఆదుర్దా పడరు; ఆవేదన పొందరు. ఉత్తరానికి వెంటనే జవాబు వ్రాసే శ్రద్ధను కూడా వాళ్లు కలిగిఉండలేదు. జీవితంలో ఒక కొత్త వ్యక్తి నీడను ఆశ్రయించినప్పుడు—స్త్రీలు అట్లా మారుతారు కామోసు! కన్నతల్లి మీద కరుణకు తావులేనంత ఇరుకుగా హృదయాలు తయారవుతాయేమో! ఎడతెగని బంధాన్ని కూడా మనుష్యులిట్లా ఎందుకు తృణీకరిస్తారో? తమ బాధ్యతలను అంత సులభంగా ఎట్లా మరిచిపోగలరో!

ఈమధ్య అమ్మ ఆరోగ్యం మరీ అధ్వాన్నంగా ఉంది. ఆవిడ గుండెజబ్బు తరుచూ తీవ్రరూపం దాల్చుతున్నది. ఖరీదైన మందులు వాడితే కొంతవరకు పరిస్థితి మెరుగు కావచ్చని డాక్టరుగారు చెప్పినమాట నిజమేగానీ, ఆ మందులుకొనే ఆర్థికస్తోమతు తన కెక్కడిది? అక్కడికీ క్రితంలో జబ్బువచ్చినప్పుడు—చేతి గడియారం తాకట్టుపెట్టి తను పాతిక రూపాయలు మందులు కొనివాడితే, చావు ప్రమాదాన్నుంచి బయటపడగలిగింది. ఈ విషయం అక్కలిద్దరకూ వివరంగా వ్రాసి, ఆవిడ ఆరోగ్యాన్ని గురించి భయాందోళనలను ప్రకటిస్తే— పెద్దక్క తనకు వేవిళ్లనీ, డాక్టరు గడపదాటి అడుగుపెట్టద్దన్నాడనీ; చిన్నక్క తనకు ఏదోమాసం ప్రవేశించిందనీ, ఏక్షణానైనా పురుడు రావచ్చనీ—వ్రాశారు. ఇంకా తను అమ్మ ఆరోగ్యం బాగుపడటానికి వాళ్ల దగ్గర్నుంచి ఆర్థిక సహాయాన్ని ఎట్లా అంచనావేయడం?

అమ్మ మంచితనం ఇప్పుడు అక్కరకు రావడంలేదు. తమకోసం ఆవిడ ఎన్ని కష్టాలు పడ్డదో, నిద్రాహారాలు మాని కుట్టుమిషన్ పనిచేసి చిన్నక్కకు సూ [illegible]

# తల్లి మనసు

తనకు ఇంటర్‌మీడియేట్‌వరకూ చదువు చెప్పించిందో, ఎన్ని కోర్కెల్ని చంపుకొని, ఆర్థికంగా ఎంత న్యూనతను భరించి కుటుంబానికి సాంఘిక విలువలు తగ్గకుండా కాపాడుకొచ్చిందో — ఇప్పుడు అక్కావాళ్లు జ్ఞాపకం పెట్టుకోకపోవచ్చు. కాని తను జన్మ జన్మలకూ మరిచిపోలేదు— తన సంతానం కోసం అమ్మపడిన శ్రమ. ఈ వయస్సులో ఆవిడను సుఖపెడ్డటం తమవిధి, బాధ్యత. ఆ విధినుంచీ, బాధ్యతనుంచీ అక్కలిద్దరూ తప్పుకోగా—తను వహించక తప్పదు. అందుకు తను సిద్ధంగానే ఉంది. ఏం జరిగినా, ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మ మనస్సుకు కష్టం కలిగించకుండా, సాధ్యమైనంతవరకు ఆవిడ ఆరోగ్యం కుదుటబడేందుకు మందులిప్పిస్తూ ఆవిడను సుఖపెట్టాలని తను చాలకాలం క్రితమే గాఢంగా నిర్ణయించుకుంది.

అమ్మ చాలామంచిది. మామిడిచెట్టులాంటి మనస్తత్వం గలది. మోహనరావుతో గల తన ప్రేమ వ్యవహారాన్ని అంతకుముందు ఆవిడతో ఎప్పుడూ చెప్పకపోయినా, తమ ప్రేమను తప్పకుండా అంగీకరిస్తుంది. తమ వివాహాన్ని స్వయంగా జరిపిస్తుంది. అమ్మ మనస్సెంతో మంచిది... అనుకుంటూ ఉండగానే సిటీబస్సు నారాయణగూడా గాంధీవిగ్రహం సెంటర్లో ఆగింది. ఆలోచనల ప్రవాహంనుంచి హఠాత్తుగా బయటబడి జానకి సిటీబస్సు దిగింది. గబగబా తెల్లనికాంతిని కప్పుకున్న రోడ్డుమీద నుంచి ఫర్లాంగుదూరంలో ఉన్న ఇంటికి వెళ్లింది.

వీధివాకిట గడపమీద కూర్చుని, జానకి తల్లి శాంతమ్మ—కూతురుకోసం తీవ్రంగా ఎదురు చూస్తున్నది.

"ఎందుకమ్మా! బయట కూర్చున్నావ్? అసలే, వాతావరణం నెమ్ముగా ఉంటేనూ" అన్నది జానకి ఇంటి గడపమెట్లు ఎక్కుతూ.

శాంతమ్మ ఏమీ మాట్లాడలేదు. ఆవిడ ముఖం మటుకు గంభీరముద్రతో బెట్టుగా ఉంది.


జానకి ఇంట్లోకివెళ్లి హ్యాండ్‌బ్యాగ్ డ్రాయరు మీద పెట్టింది. శాంతమ్మ గడపమీదనుంచి లేచి ఇంట్లోకి వచ్చింది.

"ఏమిటే! ఇంతసేపూ ఎక్కడున్నావ్!" శాంతమ్మ స్వరంలో కఠినత్వం నిప్పులు గ్రక్కింది.

జానకి మనస్సు చివుక్కుమన్నది. తల్లి మాటల్లో అంతకఠినత్వాన్నీ, కరుకుదనాన్నీ, దూకుడునూ — ఎన్నడూ చూడలేదు. విశ్చేష్టరాలై నిలబడింది.

"జానకీ! నీ వ్యవహారం ఏమీ బావుండలేదు. రెండు మూడు నెలలనుంచీ చూస్తున్నాను. వేళకు ఇంటికి రావటంలేదు. పబ్లిక్‌గార్డెన్‌లో పురుషులతో షికార్లు! ఇంకా నీకు పెళ్లి కావాల్సిఉంది. ఆసంగతి జ్ఞాపకం ఉన్నదా? ఇట్లా పురుషులతో పబ్లిక్కుగా తిరిగితే— నీబ్రతుకు చుట్టూ ఎట్లాంటి వాతావరణం పెరుగుతుందో ఆలోచించావా? ఈ వయస్సులో అపఖ్యాతి పాలైతే—ముందు జీవితం దుఃఖమయమేనన్న ఇంగితజ్ఞానంకూడా లేదా? చదువుకున్నదానివి, ఉద్యోగం చేస్తున్నదానివి— ఆమాత్రం గ్రహింపులేదా? నీ చేష్టలు నాకేమీ నచ్చడంలేదు. నీగురించి అక్కడక్కడా చెడు వినాల్సి వస్తున్నది. నైతిక విలువల్ని కోల్పోయిన స్త్రీకి దేశంలో సానుభూతి లభించదు" అన్నది శాంతమ్మ ఆవేశంతో ఆయాసపడుతూ.

నిశ్చేష్టతతో నీల్గకొనిపోయిన జానకికి, చెళ్లున చెంపపై కొట్టినట్లయింది. అమ్మలో ఏదో ఊహించజాలని మార్పు వచ్చింది. తనపై

దురభిప్రాయం గట్టిగా మనస్సుకు పట్టేట్లు ఎవరో చెప్పిఉంటారు. లేకపోతే అమ్మ ఇట్లా మాట్లాడదు. తనమీద ఇంతగా విరుచుకు పడదు. ఆవిడలో ఈ దురాగ్రహం రేకెత్తడానికి ఎవరు కారకులో?

"ఏం మాట్లాడవేం? ఇంతరాత్రివరకూ ఎవరితో కబుర్లాడుతూ కూర్చున్నావ్?" ఆవిడ స్వరంలో దూకుడు వెనుకంజ వేయు లేదు.

తను చేసిన నేరమేమీ లేదన్న ధైర్యం జానకిలో ఒక్కుమ్మడిగా రోషాన్ని రగుల్కొల్పింది. నిజం చెప్పేయాలన్న ఆవేశం ఉవ్వెత్తుగా లేచింది. శరీరమంతా పట్టుదప్పి వణక నారంభించింది. ఆమె ఇంతవరకెప్పుడూ తల్లిని ఎదిరించి మాట్లాడలేదు. ఎన్నో అవకాశాలను బలవంతంగా పరిపెట్టుకుని— ఓర్పు వహిస్తూ వచ్చింది. కాని ఆరాత్రి జానకి ఒళ్లుతెలీని కోపంలో, రోషంలో, ఉద్రేకంలో, ఆవేశంలో — తల్లిని ఎదిరించ బూనుకుంది.

"మోహనరావుతో" అన్నది జానకి కళ్లు పైకెత్తి తల్లిముఖంలోకి బాణం వదిలి చూస్తూ.

"ఎవరా మోహనరావు?"

"నేను హృదయపూర్వకంగా, భగవంతుని సాక్షిగా ప్రేమించిన యువకుడు. నెలకు రెండొందల రూపాయలు తెచ్చుకొంటూన్న ఉద్యోగి. సహృదయుడు. సద్వర్తనుడు. అందమైనవాడు. అతనూ నన్ను హృదయపూర్వకంగా భగవంతుని సాక్షిగా ప్రేమించాడు. నన్ను పెళ్లిచేసుకుంటానని వాగ్దానం చేశాడు. అతని తల్లితండ్రులుకూడా అందుకు సుముఖంగా ఉన్నారు. నేనూ అతన్ని తప్ప జీవితంలో ఎవర్నీ వివాహమాడనని అతనికి మాట ఇచ్చాను. కాని ఒక్క పొరబాటు చేశాను. కనిపెంచిన తల్లివైన నీ అనుమతి తీసుకోకుండా, స్వతంత్రించి, ఆత్మను నమ్మి వాగ్దానం చేశాను. అందుకు నన్ను క్షమించమ్మా! నా చేష్టల్ని మన్నించి, మా ప్రేమను గుర్తించి, మా వివాహాన్ని నీ చేతులమీదుగా జరిపించాల్సిన బాధ్యతనీపైనఉన్నదమ్మా!" అన్నది జానకి. ఆమె గొంతులో క్రమేపీ తెగింపూ, ఆవేశం తగ్గి, చివరకు ఆమె గొంతులో యదార్థసంవేదనా ప్రతినూలింపూ నిలిచాయి. ఆమెలోని రోషమూ కోపోద్రేకాలూ జర్రున జారిపోయాయి.

కూతురు మాటలు విన్న శాంతమ్మ నిర్విణ్ణురాలైంది. రెండు నిమిషాలకు గానీ, ఆవిడ మళ్లీ మామూలు స్థితికి రాలేదు.

"జానకీ, అతనితో నీ పెళ్లి వద్దు. నాకిష్టంలేదు" అని మంచంమీద కుప్పలా కూలిపడింది శాంతమ్మ.

"అమ్మా!" కెవ్వున కేకవేసింది జానకి

# ఆతిథ్యము

## (కీ॥ శే॥) కళాప్రపూర్ణ
## డా. చిలుకూరి నారాయణరావు

భాయీజీ! ఈ రాత్రికి
మాయింటను ఆతిథ్యం
స్వీకరించి నన్నూ నా
పేదయింటినీ ధన్యుల
జేస్తారని ఆశిస్తా
నిదిగో! మరి యెనిమిదికే
సరిగా విస్తళ్ళేస్తాం.
పుత్ర కళత్రములూ మరి
మిత్రులున్న మిత్రులు కూడా
రావాలి సుమండీ సరిగా
రాత్రి యేడు గంటలకే.
చూడండీ! మీ యింట్లో
పీట లున్నవా? ఉంటే
పంపిస్తారా? మరచితి
మా యింట్లో కంచాలసు
తినము; తినే వాని
స్తళ్ళే. మా యింట్లో మ
ఱ్ఱాకుల విస్తళ్ళున్నవి.
మీ యింట్లో అడ్డాకుల
మోదుగాకు విస్తళ్ళుం
టా యనుకొంటా, నుంటే
ఉన్నవి పంపించండేం?
మరచినాను వచ్చేటప్పుడు
రెండు లాంతరు లదనంగా
కిరసనేలు పోసుక తె-
స్తారా? వత్తులతో సహా.
సరే విందు కేమిటి
చేస్తావని అడుగుతారు
కదా! వినండి చెప్తా
తరువాతను తప్పులెంచ
కుండా చెప్తే మంచిది!
పాలు దొరికితే పరమాన్నం
మినుములు ఉంటే గారెలు
లడ్డూ చేయించాలని
ఉన్నది; పోనీ మైసూర్ పాకో?
బొబ్బట్లా? వాటికేమి —
అవి కూడా ఒకవంటేనా?
కూర లేమి టంటారీ
దిక్కుమాలి నూరిలోను
కూరలకే మొగమువాచె
కేబేజీ, పనసా, అరటీ,
వంకాయా, చిక్కుడుకాయా,
సంతంతా వెదకొచ్చే
నొకటైనా చిక్కకపోయెను;
అయితే నేం? కూరా, పచ్చడీ,
పప్పూ, పులుసూ, చారూ
మీ రెరగని వస్తువులా!
రేపనింగు రోజులలో
రెట్టింపూ, ముట్టింపూ,
నట్టింపూ, ఎట్టింపూ
ఖరీదు పెట్టి కొన్నా
ఖరాబు సామానే; కోమటి
కొండప్పది రాజ్య మింటి
నిండా పెట్టెల నిండా
కాగితాలు లక్షలు, కోట్లు
ధన తత్త్వజ్ఞుడు, ధన్యుడు.
వస్తారు కదూ రాత్రికి
సరిగా ఎనిమిదికే, వి
స్తళ్ళేస్తాం, తినివేస్తాం.
తమ కళత్రం, పుత్ర కళత్రం,
మిత్ర కళత్రం కూడా
కళత్రాలతోనే ఉంది
నేత్రానందం; రావాలని
మరీ మరీ ప్రార్థిస్తున్నా.

# తల్లి మనసు

రెండు చేతుల్లో ముఖం దాచుకొని.

బయట గాలితీవ్రతకు కిటికీ తలుపులు కొట్టుకొని పెద్దచప్పుడు చేశాయి.

*  *  *  *

సుఖదుఃఖాలకు రూపును కల్పించడంలో మనస్సు అందెవేసిన చేయి. కాని అది ప్రామాణికం కాదు. మనస్సు ఏర్పరచుకున్న పరిధిలోని ఊహలు నిజంకాకపోతే ఆవ్యక్తి ఒక్కొక్కప్పుడు బీభత్సమైన అశాంతికి గురి కావచ్చు; తీవ్రమైన మతిభ్రమను పొందవచ్చు; జీవితాన్ని లక్ష్యపెట్టని నిరాశాభావం పెంపొందవచ్చు. అది దుఃఖ తమస్సు. తన పెళ్లికి తల్లి ఇష్టపడకపోయేప్పటికి — మనస్సులో ఎన్నో ఆశల అందమైన అంతస్థుల్ని నిర్మించుకున్న జానకి అట్లాంటి దుఃఖతమస్సుకు పాల్పడింది.

ఆరాత్రినుంచీ జానకిలో విపరీతమైన మార్పు వచ్చింది. ఆరాత్రి భోజనం చేయలేదు. తల్లితో మాట్లాడలేదు. తల్లి మనస్సును అర్థంచేసుకోలేని అశక్తతతో తనలో తాను కుమిలిపోసాగింది. ఆరాత్రి ఆమె కనురెప్పలు క్రిందికి వాలలేదు. కార్చిన కన్నీరుతో తలగడ దిండు తేమతో దొర్లాడింది. హృదయం బరువెక్కి, మంచు దట్టంగా పట్టిన ఉదయంవలె అయింది.

శాంతమ్మ స్థితికూడా దాదాపు అట్లానే ఉన్నది ఆ రాత్రంతా.

మరునాటి ఉదయం జానకి కాఫీ కూడా త్రాగలేదు. తల్లిముఖంకేసి చూసే ధైర్యాన్ని కూడా కలిగి ఉండలేకపోయింది. తల్లితో ఒక్క మాట కూడా మాట్లాడలేదు. వేళకు భోజనం చేయకుండానే మామూలుగా ఆఫీసుకు వెళ్లింది. కాని ఆమె ముఖం నిరంతర ఖేదంతో నివురు కప్పిన నిప్పువలె ఉంది. కూతురులోని మార్పును తల్లి గమనించింది. కాని ఏమీ మాట్లాడలేదు. ఆవిడ మనస్సులో పరిణామం చెందని సంఘర్షణ కొనసాగుతూనే ఉంది.

ఇంటిదగ్గరనుంచి భోజనం చేయకుండా బయలుదేరడమూ, బస్సుస్టాప్‌లో సిటీబస్సు ఎక్కడమూ, ఆఫీసుముందు దిగడమూ, ఆఫీసులోకి వెళ్లి తన సీటులో కూర్చోటమూ— ఇవేమీ జానకి ఇచ్ఛాపూర్వకం చేయలేదు. అంతా యాంత్రికంగానే జరిగింది. ఆఫీసులో పనిచేసే ఉద్దేశ్యంతో రాలేదు. వచ్చి తన కుర్చీలో అట్లానే ఆలోచిస్తూ కూర్చుంది.

గోడమీద గడియారానికిమల్లే ఆఫీసులో అందరూ తమపని తాము చేసుకుంటున్నారు.

మనస్సుచే తనూ వంచించబడిందా? అమ్మను తను అర్థం చేసుకోవడంలో పొరబాటు జరిగిందా? తన ఊహలు ఎందుకు బోర్లాపడ్డాయి? అమ్మచేత తను ప్రేమకు ఎందుకు గుర్తింపును పొందలేకపోయింది? అమ్మ అట్లా ఎందుకు తన వివాహానికి అంగీకరించలేదు? ఆమెను నమ్మించడంలో తను కృతకృత్యురాలు కాలేకపోయిందా? ముందుగా తనకు చెప్పలేదన్న కోపావేశంతో అమ్మ నిర్మొహమాటంగా తృణీకరించిందా? ఎట్లా తను అర్థం చేసుకోవటం? ఎట్లా తను భావి జీవితాన్ని గురించి ఈ స్థితిలో నిశ్చయానికి రావడం! కన్నతల్లి. ప్రేమించిన యువకుడు. ఎవరు ప్రధానం తనకు? ఎవరి ఆశ్రయంలో తన భవిష్యత్తు భద్రతను కలిగి ఉంటుంది? ఎవరిని తను సంతృప్తిపర్చాలి? ఎవరి ఆదరాభిమానాలను, ప్రేమానురాగాల్ని కాపాడుకోవాలి. ఎవరి నీడలో తన బ్రతుకు సాఫల్యతను పొందుతుంది?....తను ఆత్మ విమర్శ చేసుకోగలదు. నిర్మాణాత్మకమైన నిశ్చయానికి రాగలదు. ఎవరు తనకు జీవితంలో ముఖ్యమో, ఎవరి ఆదరాభిమానాల్ని, ప్రేమానురాగాన్ని తను పొందవలసి ఉన్నదో, ఎవరి నీడలో బ్రతుకును సాఫల్యానికి తెచ్చుకోవాలని ఇంతకాలంనుంచి తాపత్రయపడిందో ఆ వ్యక్తిని సులభంగా ఎన్నిక చేయగలదు. తను ప్రేమించిన యువకుడు మోహనరావు. అతన్ని జీవితానికి వెలుగుగా భావించుకోగలదు. కాని కన్నతల్లిని వదులుకోలేదు. వర్తమానపు బ్రతుకుపుటలనుంచి ఆవిడతోడి బంధాన్ని తొలగించలేదు. తల్లి మనస్సుకు నచ్చని, ఇష్టంలేనిపని-తను స్వతంత్రించి ఎదుర్కొని చేయలేదు. ఆవిడపట్ల గౌరవాన్ని చూపాలి. ఆవిడపట్ల తన బాధ్యతను ఎల్లప్పుడూ మననం చేసుకుంటూ ఉండాల్సిందే! ఆవిడ తను కన్నతల్లి. నవమాసాలూ మోసి, ఎన్నో కష్టాల్ని భరించి, ఎంతో నికృష్టపు బ్రతుకును సహించి—తనను పెంచి, చదువు చెప్పించి, ఇంతదాన్ని చేసింది. అందుకు తను కృతజ్ఞత చూపడం తన ధర్మం; అందుకు తను ఆమె మాటల్ని, కోర్కెల్ని, ఇష్టాల్ని గౌరవించడం తన కర్తవ్యం. అందుకు తను ఈ పెద్ద


మీ అందానికి



గ్లోరియా అనే సౌందర్యపోషక ద్రవం, ముదిరూపును పోగొట్టి మీ ముఖానికి, చక్కని లేతదనాన్ని, కాంతిని తెచ్చును మొటిమలు, మచ్చలు, ముడుతలు, ఎండకువచ్చిన నలుపును పోగొట్టి. ముఖాన్ని తెలుపుచేసి మీఅందాన్ని రోజు రోజుకీ ఎక్కువ చేయును. మొదటి పూతలోనే కొంత అందము వచ్చును. వాడిచూస్తే విడువరు అన్నిషాపులలోను దొరకును

జనితా ప్రొడక్ట్సు, ఏలూరు, (ఆంధ్ర)



మీరు చదవాలి



జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు :-...... రూ 3-50

యువతి :- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు......... రూ. 3-50

సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు............ రూ. 3-50

పోష్టు ఖర్చులు చితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోష్టుద్వారా మీయింటికి పంప బడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)



పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్ట గ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AW-13) Jullundur City.

వయుస్సులో ఆవిడ ఏ మానసికబాధలకు లోను కాకుండా ఏ దిగులుకూ దిగజారకుండా కాపాడుతూ, సుఖపెట్టటం తన బాధ్యత. ఈ ధర్మాలనూ, కర్తవ్యాలనూ, బాధ్యతలనూ తల్లిపట్ల చెల్లించాల్సి ఉంది. ఆవిడ మనస్సుకు నచ్చని, ఇష్టంలేని మోహనరావును తను వివాహమాడి జీవితంలో ఎట్లా సౌఖ్యాన్ని పొందగలదు?... ఎట్లా? ఏం చేయాలి? అమ్మను ఎదిరించి తను అతన్ని పెళ్లి చేసుకోగలదా? అట్లా చేసుకుంటే అమ్మ తనను క్షమిస్తుందా? క్షమించకపోతే ఆవిడపట్ల తన ధర్మమూ, కర్తవ్యమూ, బాధ్యతా నెరవేరినట్లవుతాయా ?... మరి హృదయానికి హృదయంగా ప్రేమించిన మోహనరావును వదులుకోగలదా? 'నిన్ను నేను పెళ్లి చేసుకోను' అని ముఖంమీద కాల్చిపెట్టినట్లుగా చెప్పగలదా?... లేదు, తను చెప్పలేదు. అట్లా చెప్పడం దారుణమైన మోసం. ఎదుటి హృదయపు ప్రేమతో ఆటలాడుకున్నట్లవుతుంది. ఒక వ్యక్తిని నమ్మించి, అతని హృదయాన్ని పూర్తిగా ఆకర్షించి, ఆశపెట్టి, మలభంగా తృణీకరించడం స్త్రీ చేయదగ్గ వ్యవహారంకాదు. నిర్మల హృదయంతో, నిండైన ఆత్మతో, పరిపూర్ణమైన అనురాగంతో ప్రేమించిన స్త్రీ అట్లా ఎన్నటికీ చేయలేదు. మరి తనేం చేయాలి? తల్లికి ఎట్లా సమాధానం చెప్పాలి? మోహనరావుకు ఏమని సంజాయిషీ చెప్పుకోవాలి? తను పెళ్లికి అతని ప్రక్కనుంచి వాతావరణమంతా సుముఖంగా ఉన్నది. తను గూడా తన ప్రక్కనుంచి ఏమీ అడ్డంకులు ఉండబోవని గట్టిగా చెప్పింది. తామిద్దరూ శుభ ముహూర్తంకోసం ఆదేపనిగా ఎదురుచూస్తున్నారు. ఇట్లాంటి తరుణంలో తనెట్లా అతనితో తను పెళ్లి చేసుకోవడంలేదని చెప్పాలి? మరి చెప్పకపోతే... తల్లి! చెప్పగలిగితే... మోహనరావు! ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన యువకుడు. తను చెప్పలేదు... ఎట్లా చెప్పడం!...తను ఆలోచించలేదు. ఆలోచించినా తను నిశ్చయానికి గట్టిగా రాలేదు. వచ్చినా ఆ నిశ్చయం ప్రకారం సాహసంచేయలేదు. తను... తను.... ఏం చేయాలి?.. ఏం చేయగలదు? ఏమీ చేయలేదు—ఇట్లా ఆలోచించటంతప్ప. ఇట్లా నిర్విరామంగా ఆలోచించి మతి పోగొట్టుకోవటం తప్ప...

సాయంత్రంవరకూ జానకి ఆఫీసులో తన కుర్చీలో అట్లానే కూర్చుని ఆలోచిస్తూనే ఉన్నది. మధ్యలో ఎంతోమంది ఆమె పరిస్థితిని గురించి ఎన్నో ప్రశ్నలువేసి, ఆమెలో చైతన్యాన్ని కలిగించాలని చూశారు. కాని ఆమె "ఏమీలేదు" అన్న ముక్తసరి జవాబుతో అందర్నీ ఒకళ్ల ముఖాలు ఒకళ్ళు చూసుకొనేట్టు చేసింది.

జానకి ఆఫీసునుంచి బయటికొచ్చే సమయంలో మోహనరావు తటస్థపడ్డాడు.

మోహనరావును చూడగానే జానకి అవ్యక్తమైన భయంతో అంతర్లీనమైన ఆందోళనతో తడబడింది. అతని ముఖంకేసి తిన్నగా చూడలేకపోయింది. తెచ్చికోలు నవ్వుకూడా ఆమె పెదాలపై ప్రతిబింబించలేదు. పైపెచ్చు అతన్ని చూడనట్టుగా తప్పించుకోబోగా, ఆమె ప్రవర్తనను చూసి, అర్థంచేసుకోలేక—మోహనరావు సంభ్రమాశ్చర్యచకితుడైనాడు. "జానకీ!" అని నోరెత్తి కేకవేశాడు.

రిక్షా ఎక్కబోతున్న జానకి ఎలెక్ట్రిక్ షాక్ తగిలినట్టుగా ఆగింది. మోహనరావు జానకిదగ్గర కొచ్చాడు.

ఇద్దరూ ఆసాయంత్రం కూడా పబ్లిక్ గార్డెన్స్‌కు వెళ్లారు. అతని బలవంతంపైనే ఆమె వెళ్లింది.

ఇద్దరూ పచ్చగడ్డిపై కూర్చున్నారు. సాయంత్రపు ఎండ నల్చగా పడుతూంది. రంగురంగుల పూలచెట్లు ఆ ఎండకు మనోహరంగా నవ్వుకుంటూ, ఆ వాతావరణానికి వింతశోభను చేకూర్చుతున్నాయి. అనేక తరహాలకు చెందిన వ్యక్తులు ఆవేళ ఆచోట కులాసాగా కాలక్షేపం జేస్తున్నారు.

"మన వివాహం విషయంలో మీ అమ్మగారి అభిప్రాయం కనుక్కున్నావా?" అన్నాడు మోహనరావు.

అట్లాంటి ప్రశ్నకు తాను జవాబు చెప్ప వల్సివస్తుందని ముందుగా అనుకొన్న జానకి, విచలిత కాలేదుగానీ, వెంటనే జవాబు చెప్పలేకపోయింది. ధాలియా పూలమొక్కలకేసి చూస్తూ ఆలోచన నటించింది.

మోహనరావు మనస్సులో అనుమానపు పాడ తలఎత్తగా మళ్లీ హెచ్చరించాడు.

"ఇంకా అడగలేదు. ఆవిడ ఆరోగ్యం బావుండలేదు." మృదువుగా అబద్ధమాడింది జానకి.

మోహనరావు హృదయం బరువుగా నిట్టూర్పు విడిచింది.

అట్లా మోహనరావు రెండు మూడుసార్లు అడిగాడు తర్వాత మాసంరోజులలోపు. జానకి ఏదోవిధంగా వాయిదా వేస్తూనే వస్తూన్నది. కాని తమ వివాహం తల్లికి ఇష్టంగా లేదనీ, తల్లి మనసును కష్టపెట్టడం తనవల్లకాదనీ జానకి చెప్పలేదు. ఆమె అంతర్మనస్సు నిరంతరం క్షోభకు గురి అవుతున్నా—దన్వంత బయటపెట్టలేదు. మూసిఉన్న గుప్పెటలోని రహస్యంవలె వాళ్లిద్దరిమధ్యా రోజులు నిరీక్షణతో గడుస్తున్నాయి. జానకి ఎందుకిట్లా ఆలస్యం చేస్తున్నదో అతనికి అర్థంకావడంలేదు. కాని ఆమెమీద ప్రేమనూ, అభిమానాన్నీ, అనురాగాన్నీ, అతను పీసమెత్తు తగ్గించలేదు. ఆమె ఎప్పటికైనా తననే పెళ్లి చేసుకుంటుందన్న విశ్వాసం అతని ఆత్మకు



డాక్టరు కండి

ఇంటో కూర్చుని, పోస్టల్ ట్యూషన్ ద్వారా, గవర్నమెంటు రిజిస్టరు కాలేజినుంచి మీరు ఒక డిప్లమో పొందవచ్చును. ఫ్రీ ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

**Indian Homoeopathic College**
**(A.W.P.) Jullundur City**

Today's BIGGEST RADIO BUY!

JHANKAR




మోడల్ జిజే 642 ఏ ఓయు ఆర్ పి స్టేజ్ 6 వాల్వులు (10 ఫంక్షనులు) 4 బ్యాండ్స్ 4''×6'' హెచ్ ఎఫ్ స్పీకర్. ఏసి, ఏసి/డిసి ధర రు. 435 (ఎక్సైజ్ డ్యూటీసహా) పన్నులుఅదనం.

Only JHANKAR OFFERS SO MUCH FOR SO LITTLE !

రేడియో డివిజన్
ఇండియన్ ప్లాస్టిక్సు లిమిటెడ్
బొంబాయి-67

సదరన్ జోనుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు
జే.ఓ. ఫోన్‌కంపెనీ, 13 మింట్‌వీధి, మద్రాసు.

అంటుకొనిపోయిన మాట వాస్తవమే గానీ, నిరీక్షణ బాధను భరించలేక ఓ సాయంకాలం జానకితో గట్టిగా మాట్లాడాడు మోహనరావు.

"జానకీ! నీసంగతి నాకు బోధపడడంలేదు. మనపెళ్ళిని గురించి అమ్మగారి అనుమతిని పొంద డానికి ఇంత ఆలస్యం ఎందుకు జరుగు తున్నదో నాకర్థం కావడంలేదు. ఏమైనా సమస్యలుంటే చెప్పుకుని పరిష్కారమార్గాలు వెతుక్కోవచ్చుగా? ఆలస్యం జరిగినకొద్దీ— ఏమేమి అవాంతరాలు వచ్చిపడతాయోచెప్పలేంగదా! మన వివాహం సాధ్యమైనంత త్వరలో జరగటం మేలు. రేపు సాయంత్రం నాకు మీ అమ్మ గార్ని అడిగి అభిప్రాయం చెప్పు. మళ్ళీ వాయిదావేస్తే నాకు బావుండదు. ఎంత కాలం నా ఓర్పును పరీక్షిస్తావు? మన వివాహం అమ్మగారి కిష్టంలేకపోయినా—ఆసంగతి చెప్ప డానికి జంకకు. ఆపైన ఏదైనా మార్గాన్ని ఆలోచించవచ్చు."

"సరే. రేపు సాయంత్రం తప్పకుండా ఆవిడను కనుక్కొని చెబుతాను మోహన్. మనపెళ్ళి ఇట్లా విలంబనం జరగడం ఇద్దరికీ శ్రేయస్కరం కాదు" అన్నది జానకి మనస్సులో తలుక్కుమన్న ఆలోచన ఆధారంతో.

ఆ సాయంకాలం కుమికిటి పడకముందే సిటీబస్సులో ఇంటికి వెళుతూ జానకి ఒకుతర మైన నిర్ణయానికి వచ్చింది. ఈ రాత్రికి తల్లిని మళ్ళీ మోహనరావుతో తన పెళ్ళి విషయమై హెచ్చరించాలి. ఆవిడ ఒప్పుకోక పోతే "నేను జీవితంలో అతన్ని తప్ప వివాహం చేసుకోను" అని గట్టిగా చెప్పాలి. ఆపైన అమ్మ తన ప్రేమను గుర్తించి, తన భావి జీవితాన్ని దృష్టిలో పెట్టుకొని—అభిప్రాయాన్ని మార్చుకుంటుందో, లేక తన అయిష్టతను నిర్మొహమాటంగా వెల్లడిస్తుందో!....ఏమైనా తను మోహనరావును పెళ్ళి చేసుకోవాల్సిందే! చివరకు.. అమ్మను ఎదిరించి అయినా! తల్లిమనసుకు కష్టం కలిగించి అయినా! తను తను ఈ నిర్ణయాన్నుంచి దిగజారిపోరాదు.

జానకి సిటీబస్సుదిగి ఇంటికి వెళ్ళేటప్పటికి బాగా చీకటి బడింది. రోడ్లన్నీ విద్యుద్దీపాల కాంతిని కప్పుకున్నాయి. ఆమె వీధి వాకిట్లో అడుగుపెట్టేసరికి—తన ఇంట్లో ఇరుగుపొరుగు వాళ్ళూ, సుందరరావుగారూ, సీతారావమ్మా, సూర్యనారాయణగారూ హడావుడిగా ఉండటాన్ని చూసింది. కొన్ని క్షణాలపాటు స్తంభించి పోయింది. డాక్టరుగారు కూడా ఉన్నారు. జానకి గబగబా ఇంట్లోకి వచ్చింది.

మంచంపైన తల్లి శాంతమ్మ పడుకో బెట్టబడి ఉన్నది. డాక్టరుగారు ఇంజక్షన్ అప్పుడే ఇచ్చారు.

"ఏమండీ! డాక్టరుగారూ!" అన్నది జానకి అదుర్దాగా.

"మళ్ళీ గుండెజబ్బు హఠాత్తుగావచ్చిందమ్మా! సుందరరావుగారు కబురు చేశారు. ఈరాత్రి గడిస్తే ఫర్వాలేదని చెప్పవచ్చు. మళ్ళీ పది గంటలకొచ్చి ఇంకో ఇంజక్షన్ ఇస్తాను. ఓ అరగంటా, ముప్పావుగంటలో మాట్లాడ వచ్చు" అని వెళ్ళాడు డాక్టరు.

"అవునమ్మా! నేనుఊసుబోక ఏదో మాట్లాడ దామని సాయంకాలం మీ ఇంటికొచ్చాను. అప్పటివరకూ శాంతమ్మగారు బాగానే ఉంది. నాతో ఏవేవో పెళ్ళిళ్ల వ్యవహారాలు కూడా మాట్లాడింది. అట్లా మాట్లాడుతూనే ఉండగా హఠాత్తుగా గుండెల్లో ఏదో నొప్పిగా ఉందని మంచంమీద వాలింది. తర్వాత ఒళ్ళంతా చెమట పట్టడమూ— కనుగుడ్లు తేలవేయటమూ, నోటమాట రాకపోవటమూ— నాకు భయంవేసి, మావార్ని పిలిచి, వెంటనే డాక్టరుకు కబురు చేశాను. డాక్టర్‌గారు వచ్చి ఇంజక్షన్ ఇచ్చారు. ఇంతలో నువ్వు రానేవచ్చావు. ఎల్లాగైనా గుండె జబ్బులు ప్రమాదకరమైనవే! ఏక్షణంలో వస్తాయో, మనిషిని ఏంజేస్తాయో తెలియదు" అన్నది సుందర్రావు భార్య సీతారావమ్మ.

జానకి అంతా వింటూ తల్లి మంచం దగ్గర కూర్చున్నది. విసనకర్ర పుచ్చుకొని విసురుతూన్నది. ఆమెలో 'అమ్మ బ్రతుకు తుందో లేదో' అన్నభయం నరనరానికీ వ్యాపించి కలవరపెడుతూంది.

ఇరుగుపొరుగు వాళ్ళంతా జానకికి ధైర్యం చెప్పి వెళ్ళిపోయారు.

గంటతర్వాత శాంతమ్మకు కొంచెం స్పృహవచ్చింది. మెల్లగా కళ్ళుతెరిచి చూసింది. తన మంచంప్రక్కనే కూతురు ఉండటాన్ని గమనించింది. ఆవిడ నేత్రాలనుంచి అకస్మా త్తుగా కన్నీరు జారింది.

"అమ్మా!" అన్నది జానకి పదునైన ఉద్వేగంతో.

"ఊ!" అని మూలిగింది శాంతమ్మ.

"ఒంట్లో ఎలా ఉంది?"

ఈమధ్య చాలా రోజుల్నుంచి జానకి తల్లితో సరిగ్గా మాట్లాడటంలేదు. తన పెళ్ళికై ఆవిడ ఒప్పుకోలేదన్న కోపంతో, బాధతో ఉక్రోషంతో పెడముఖంగా ఉంటూన్నది. మళ్ళీ తల్లితో మాట్లాడటం ఆ జబ్బుచేసిన రాత్రే.

".....నేను బ్రతకడం అసంభవం. నాకు రోజులు దగ్గర పడుతున్నాయి. కాని నా అంత్యదశలో నీ దుఃఖాన్ని నేను చూడలేను. నా స్వార్థపూరితలో ఆలోచనలవల్ల—నీబ్రతుకు సుఖం దెబ్బతినరాదు. నావల్ల నీజీవితం పెరక్కుండా ఉండటాన్ని ఈ స్థితిలో సహించను. తల్లిగా నీపట్ల నా బాధ్యతను స్వలాభంతో మరిచినా — జీవితంలో వెలుగును నువ్వు వెతు క్కుంటే, ఆ వెలుగుకు నువ్వు అర్హురాలవు కావని నేను శాసించడం సమంజసంకాదు.



జానకీ, నువ్వు మోహనరావును పెళ్ళి చేసుకో. ఇదే నా తుది కోర్కె. ఏతల్లి మనసులోనూ జొరబడటానికి వీలులేని ఓ పాపపు ఆలోచన నా మనస్సులో జొరబడి, ఆపెళ్ళికి విముఖతను చూపెట్టింది గానీ — మోహనరావు ను పెళ్ళిచేసుకోవడం నీకు అన్నివిధాలా శ్రేయ స్కరం. అతన్ని గురించి నాకు తెలుసు. నువ్వు పెళ్ళి చేసుకుంటే, ఇద్దరు అక్కలకు మల్లే భర్త మోజులోపడి—నన్ను గురించీ, నా ఆరోగ్యాన్ని గురించీ, నా బాగోగుల గురించీ మర్చిపోతావనీ, నాబ్రతుకు దిక్కుమాలినది అవుతుందనీ ఓ దురాలోచన ఏర్పర్చుకొని—ఇంతకాలమూ నీ పెళ్ళి ప్రయత్నాలు చేయకుండా, నీకు నువ్వు చేసుకున్నా అయిష్టతను తెల్పుతూ వచ్చాను. ఇది తల్లి ధర్మానికి విరుద్ధమైన స్వార్థమే కావచ్చు. లోకంలో ఎవ్వరూ హర్షించ వీలులేని స్వలాభమే కావచ్చు. కాని అనారోగ్య కారణాలవల్ల, బ్రతుకుమీద ఇంకా ఆశ నశించకపోవడంవల్ల, నీ మనస్తత్వంపై సరైన అంచనా వేసుకోలేక పోవడంవల్ల— అట్లాంటి చెడు ఆలోచనకు తావు కల్పించాల్సి వచ్చింది. ఈ మరణకాలంలో భగవంతుడే నా మనస్సు నిజస్వరూపాన్ని చెప్పిస్తున్నాడు. ఈ పాపపు మనస్సుతో మరణించడం కూడా మేలుకాదు.... నువ్వు మోహనరావునే తప్పకుండా పెళ్ళి చేసుకో జానకీ! అదే నా ఆత్మకు శాంతి" అన్నది శాంతమ్మ కళ్లనీళ్ళు తుడుచుకుంటూ.

"అమ్మా!" అని బావురుమన్నది జానకి. ★